# అక్బర్‌నామాలోని మూడో సంపుటం దేన్ని వివరిస్తుంది?



**వివరణాత్మక సమాధానాలతో**
**అన్ని రకాల పోటీ పరీక్షలకు ఉపయుక్తం**

1. **ఖర్చీ పూజను '14 దేవతల పండుగ' అని కూడా పిలుస్తారు. ఇది కింది రాష్ట్ర ప్రధాన పండుగల్లో ఒకటి.**
(ఎ) అసోం (బి) నాగాలాండ్
(సి) త్రిపుర (డి) మేఘాలయ
**సమాధానం: సి**

**వివరణ:** ఇటీవల ఖర్చీ పండుగను త్రిపుర ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు.

**ఖర్చీ పూజ**
- '14 దేవతల పండుగ' అని కూడా పిలుస్తారు. ప్రతి సంవత్సరం జూలై లేదా ఆగస్టులో అమావాస్య తర్వాతి ఎనిమిదో రోజున ఖర్చీ పూజను జరుపుకొంటారు.
- ఈ పండుగ త్రిపుర ప్రజల పితృ దేవత అయిన చతుర్దశ దేవతా ఆరాధన చుట్టూ కేంద్రీకృతమై ఉంది.
- 'ఖర్చీ' అనే పదం రెండు త్రిపురి పదాల నుంచి వచ్చింది 'ఖర్' లేదా 'ఖర్తా' అంటే పాపం, 'చి' అంటే శుభ్రపరచడం (అంటే పాప ప్రక్షాళన అని అర్థం).
- పండుగ సమయంలో త్రిపుర ప్రజలు 14 మంది దేవతలతో పాటు భూమిని కూడా పూజిస్తారు.
- ఈ పండుగ గిరిజన మూలాలను కలిగి ఉన్నప్పటికీ దీన్ని త్రిపురలోని గిరిజన, గిరిజనేతర ప్రజలు జరుపుకొంటారు.

2. **'కలరిపయట్టు' అనే ప్రాచీన భారతీయ యుద్ధ కళ ప్రాథమికంగా ఏ రాష్ట్రంతో సంబంధం కలిగి ఉంది?**
ఎ) కేరళ బి) తమిళనాడు
సి) కర్ణాటక డి) ఆంధ్రప్రదేశ్
**సమాధానం: సి**

**వివరణ:** కలరిపయట్టు అనేది కేరళ రాష్ట్రంలో ఉద్భవించిన సంప్రదాయ భారతీయ యుద్ధ కళ. ఇది ఒక సంక్లిష్టమైన, సంపూర్ణమైన వ్యవస్థ. ఇది అభ్యాసకుని శారీరక, మానసిక, ఆధ్యాత్మిక సామర్థ్యాలను అభివృద్ధి చేయడానికి భౌతిక కదలికలు, ధ్యానం, శ్వాస పద్ధతులను మిళితం చేస్తుంది. కలరిపయట్టు దాని ప్రత్యేకమైన యుద్ధ కళలు, యోగా, నృత్యాల సమ్మేళనానికి ప్రసిద్ధి చెందింది. ఇది బలం, వశ్యత, సమన్వయాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

3. **సరైన ప్రకటనను ఎంచుకోండి.**
ఎ) అశోకుని గ్రంథాలు చాలావరకు పాళీ భాషలో ఉండి ఖరోష్ఠి లిపిలో ఉన్నాయి
బి) అశోకుని గ్రంథాలు చాలావరకు ప్రాకృతంలో ఉండి ఖరోష్ఠి లిపిలో ఉన్నాయి
సి) అశోకుని గ్రంథాలు చాలావరకు పాళీలో ఉండి బ్రాహ్మీ లిపిలో ఉన్నాయి
డి) అశోకుని గ్రంథాలు చాలావరకు పాకృతంలో ఉండి బ్రాహ్మీ లిపిలో ఉన్నాయి
**సమాధానం: డి**

**వివరణ:** అశోకుడు తన ధర్మ సందేశాన్ని వ్యాప్తి చేయాలనుకున్నాడు. అందువల్ల అతను ప్రాకృతాన్ని ఉపయోగించాడు. ఎందుకంటే ఇది పాళీతో పోలిస్తే సాధారణ ప్రజలు ఎక్కువగా ఉపయోగిస్తారు. ఖరోష్ఠి లిపిని వాయవ్య ప్రాంతంలోనే ఉపయోగించారు. ఇతర అన్ని ప్రాంతాలకు రాతి శాసనాలు, స్తంభాలపై రాయడానికి బ్రాహ్మీని ఉపయోగించారు. అందువల్ల చాలా గ్రంథాలు బ్రాహ్మీలో ఉన్నాయి.

4. **కింది వాక్యాలను పరిశీలించండి.**
1. అబుల్ ఫజల్ ఐన్-ఇ-అక్బరీలో మూడు సంపుటాలుగా అక్బర్ పాలన చరిత్రను నమోదు చేశాడు
2. మొదటి భాగంలో అక్బర్ ఆస్థాన పరిపాలనకు సంబంధించి వివరాలను నమోదు చేశారు
3. రెండో భాగంలో అక్బర్ పాలనలోని సంఘటనలను నమోదు చేశారు
**సరైన సమాధానం ఎంచుకోండి.**
ఎ) 1 బి) 1, 2
సి) 2, 3 డి) 3 **సమాధానం: డి**

**వివరణ:** అక్బర్‌నామాలో అబుల్ ఫజల్ మూడు సంపుటాలుగా అక్బర్ పాలనా చరిత్రను నమోదు చేశాడు. అక్బర్‌నామా మొదటి సంపుటం అక్బర్ పూర్వీకుల చరిత్ర గురించి వివరిస్తుంది. రెండో సంపుటం అక్బర్ పాలనలోని సంఘటనలను కవర్ చేస్తుంది. ఐన్-ఇ-అక్బరీ అని పిలువబడే మూడో సంపుటం సామ్రాజ్య పరిపాలనా వ్యవస్థను వివరిస్తుంది. ఇది అక్బర్ కుటుంబం, సైన్యం, ఆదాయాలు, సామ్రాజ్య భౌగోళిక స్వరూపం గురించి కూడా వివరిస్తుంది.

5. **భారతీయ పెయింటింగ్‌లకు సంబంధించి కింది జతలను పరిగణించండి.**

| పెయింటింగ్ – | ప్రాంతం |
|---|---|
| 1. ఫాడ్ పెయింటింగ్ : | రాజస్థాన్ |
| 2. తంకా పెయింటింగ్ : | సిక్కిం |
| 3. కలంకారి : | ఆంధ్రప్రదేశ్ |

ఎన్ని సరిగ్గా సరిపోలాయి?
ఎ) ఒక జత బి) రెండు జతలు
సి) మూడు జతలు డి) ఏవీ సరిపోలలేవు
**సమాధానం: సి**

**వివరణ:** సాంస్కృతిక మంత్రిత్వ శాఖ 46వ ప్రపంచ వారసత్వ కమిటీ సమావేశం కోసం ప్రాజెక్ట్ PARIని ప్రారంభించింది.

**ప్రాజెక్ట్ PARI గురించి**
- పాజెక్ట్ PARI స్ఫూర్తిని పొందే ప్రజా కళను ముందుకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది. ఆధునిక ఇతివృత్తాలు, సాంకేతికతలను కలుపుతూ సహస్రాబ్దాల కళాత్మక వారసత్వాన్ని కలిగి ఉంది.
- దేశం నలుమూలల నుంచి కళాకారులు వివిధ వాల్ పెయింటింగ్‌లను రూపొందించడానికి ఒకచోట చేరి ఈ ప్రాజెక్ట్ కింద కుడ్య చిత్రాలు, శిల్పాలు, సంస్థాపనలు సిద్ధం చేస్తున్నారు.
- విభిన్న శైలుల ద్వారా ప్రేరణ పొందిన సృజనాత్మక కాన్వాస్‌లు
- ఫాడ్ పెయింటింగ్ (రాజస్థాన్), తంకా పెయింటింగ్ (సిక్కిం/లడఖ్), గోండ్ ఆర్ట్ (మధ్యప్రదేశ్),తంజావూరు పెయింటింగ్ (తమిళనాడు), కలంకారి (ఆంధ్రప్రదేశ్), అల్పోనా ఆర్ట్ (పశ్చిమ బెంగాల్), చేర్యాల్ పెయింటింగ్ (తెలంగాణ), పిచ్వాయ్ పెయింటింగ్ (రాజస్థాన్), లాంజియా సౌరా (ఒడిశా), పట్టచిత్ర (పశ్చిమ బెంగాల్), బని థాని పెయింటింగ్ (రాజస్థాన్), వర్లీ (మహారాష్ట్ర), పితోరా కళ (గుజరాత్), ఐపాన్ (ఉత్తరాఖండ్), కేరళ కుడ్య చిత్రాలు (కేరళ), అల్పన కళ (త్రిపుర)...

6. **ఇటీవల భారతదేశం నుంచి 43వ యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా కింది వాటిలో ఏది లిఖించబడింది?**
ఎ) అసోంలోని మొయిదమ్‌లు
బి) శాంతినికేతన్, పశ్చిమ బెంగాల్
సి) బాగ్ గుహలు, మధ్యప్రదేశ్
డి) బాంధవ్‌గర్ నేషనల్ పార్క్, మధ్యప్రదేశ్
**సమాధానం: ఎ**

**వివరణ:** న్యూఢిల్లీలో జరిగిన ప్రపంచ వారసత్వ కమిటీ 46వ సెషన్‌లో అసోంలోని మొయిదమ్‌లు ('పిరమిడ్స్ ఆఫ్ ఇండియా' అని కూడా పిలుస్తారు) 43వ యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్‌గా లిఖించబడింది.

**అసోం మొయిదమ్‌లు**
- చారైడియోలోని మొయిదమ్‌లు, అహోం రాజ వంశస్థులకు శ్మశాన వాటికగా ఉపయోగపడే గాండ్ మట్టి దిబ్బల వరుస.
- ఈ నిర్మాణాలు 13వ శతాబ్దానికి చెందినవి. తాయ్-అహోం ప్రజల సంక్లిష్టమైన అంత్యక్రియల పద్ధతులు, విశ్వోద్భవ విశ్వాసాలను ప్రదర్శిస్తాయి.
- మొయిదమ్‌లు వాటి అర్ధ గోళాకార ఆకారం, ఇటుక నిర్మాణాలు, అష్టభుజి సరిహద్దు గోడలు వంపుతో కూడిన గేట్‌వేలతో ఉంటాయి.

7. **మహాబోధి ఆలయానికి సంబంధించి కింది ప్రకటనలను పరిగణించండి.**
1. ఈ ఆలయం మహాబోధి వృక్షానికి తూర్పున ఉంది. ఇక్కడ గౌతమ బుద్ధుడు మోక్షం పొందాడని విశ్వసిస్తారు
2. దీన్ని రాణి అహల్యాబాయి హోల్కర్ నిర్మించారు
3. ఇది యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశం
**పై స్టేట్‌మెంట్లలో ఎన్ని సరైనవి?**
ఎ) ఒకటి బి) రెండు
సి) మూడు డి) ఏదీ కాదు
**సమాధానం: బి**

**వివరణ:** స్టేట్‌మెంట్-1 సరైనది: గౌతమ బుద్ధుడు మోక్షం పొందాడని విశ్వసించే మహాబోధి వృక్షానికి తూర్పున బోధ్ గయలోని మహాబోధి ఆలయం ఉంది.
**స్టేట్‌మెంట్-2 సరైనది కాదు:** మహాబోధి ఆలయ సముదాయం 3వ శతాబ్దం B.C.లో అశోక చక్రవర్తిచే నిర్మితమైన మొదటి దేవాలయం, ప్రస్తుత ఆలయం 5వ-6వ శతాబ్దాల నాటిది.
**స్టేట్‌మెంట్-3 సరైనది:** బోధ్ గయలోని మహాబోధి ఆలయ సముదాయం యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశం.

8. **అతను 15 సంవత్సరాల వయస్సులో 1921లో సహాయ నిరాకరణ ఉద్యమంలో చేరాడు. మహాత్మా గాంధీ 1922లో సహాయ నిరాకరణ ఉద్యమానికి ముగింపు పలకాలని నిర్ణయించుకున్నప్పుడు అతను అసంతృప్తి చెందాడు. కాకోరి రైలు దోపిడీ (1925), సాండర్స్ హత్య (1928), వైస్రాయ్ హత్యాయత్నం (1929), అతను హిందుస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్ (HRA)ను పునర్ వ్యవస్థీకరించాడు.**
**పై విషయాలు కింది వ్యక్తుల్లో ఎవరి గురించి?**
ఎ) ఖుదీరామ్ బోస్
బి) రామ్ ప్రసాద్ బిస్మిల్
సి) అష్ఫాఖుల్లా ఖాన్
డి) చంద్ర శేఖర్ ఆజాద్ **సమాధానం: డి**

**వివరణ:** చంద్ర శేఖర్ ఆజాద్‌గా ప్రసిద్ధి చెందిన చంద్ర శేఖర్ తివారీ 1906, జూలై 23న జన్మించాడు.
- 1921లో 15 సంవత్సరాల వయస్సులో సహాయ నిరాకరణ ఉద్యమంలో చేరాడు. 1922లో సహాయ నిరాకరణ ఉద్యమం నిలిపివేయటంతో, రామ్ ప్రసాద్ బిస్మిల్ నేతృత్వంలోని హిందుస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్ (HRA)లో చేరాడు.
- కాకోరి రైలు దోపిడీ (1925), జాన్ పి.సాండర్స్ హత్య (1928), వైస్రాయ్ హత్యాయత్నం (1929) వంటి ముఖ్యమైన చర్యల్లో పాల్గొన్నాడు.
- 1928లో, ఆజాద్, భగత్ సింగ్, ఇతరులతో కలిసి, సోషలిస్ట్ సూత్రాల ఆధారంగా స్వతంత్ర భారతదేశాన్ని సాధించే లక్ష్యంతో HRAని హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ (HSRA)గా పునర్ వ్యవస్థీకరించారు.

9. **హరప్పా సైట్‌లకు సంబంధించి కింది జతలను పరిగణించండి.**

| హరప్పా సైట్ – | నది |
|---|---|
| 1. మొహెంజోదారో : | సింధు |
| 2. లోథాల్ : | సరస్వతి |
| 3. హరప్పా : | రావి |

**పై జతల్లో ఎన్ని సరిగ్గా సరిపోలాయి?**
ఎ) ఒక జత బి) రెండు జతలు
సి) మూడు జతలు డి) ఏవీ సరిపోలలేవు
**సమాధానం: బి**

**వివరణ:** మూడు జతలు సరిగ్గా సరిపోలాయి.
- మొహెంజోదారో పాకిస్థాన్‌లోని సింధ్‌లో దిగువ సింధు నదికి కుడి (పశ్చిమ) ఒడ్డున ఉంది.
- హరప్పా ఓడరేవు పట్టణం లోథాల్ పురావస్తు అవశేషాలు ఖంభాట్ గల్ఫ్‌లో సబర్మతి ఉపనది అయిన భోగావా నది వెంబడి ఉన్నాయి. హరప్పా, రావి నది ఎడమ ఒడ్డున తూర్పు పాకిస్థాన్‌లో ఉంది.

10. **సింధు లోయ నాగరికతకు సంబంధించి కింది వాటిలో సరైనది ఏది?**
1. దీన్ని కాంస్య యుగ నాగరికత అని కూడా పిలుస్తారు
2. రాఖీగర్హి, భారత ఉపఖండంలోని అతిపెద్ద హరప్పా ప్రదేశం
**సరైన సమాధానాన్ని ఎంచుకోండి.**
ఎ) 1 బి) 2 సి) 1, 2 డి) 1, 2 కాదు
**సమాధానం: సి**

**వివరణ:** హరప్పా నాగరికతను ఈజిప్ట్, మెసపొటేమియాతో కలిసి పురాతన ప్రపంచ నాగరికతల్లో ఒకటిగా భావిస్తారు.
- ఇది సింధూ నది వెంబడి అభివృద్ధి చేయబడింది. ఆ కారణంగా దీన్ని సింధు లోయ నాగరికత అని కూడా పిలుస్తారు.
- హరప్పా నాగరికత కాంస్య యుగ నాగరికతగా గుర్తించబడింది. ఎందుకంటే రాగి ఆధారిత మిశ్రమాలతో తయారు చేసిన అనేక వస్తువులు కనుగొనబడ్డాయి. రాఖీగర్హి, భారత ఉపఖండంలోని అతిపెద్ద హరప్పా ప్రదేశం.

కె.భాస్కర్ గుప్తా
హైదరాబాద్



## విద్య, ఉద్యోగ సమాచారం

### సీఎస్ఐఆర్‌లో...

**సీఎస్ఐఆర్-ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటిగ్రేటివ్ మెడిసిన్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- మొత్తం ఖాళీలు: 8
- పోస్టులు: సెక్యూరిటీ ఆఫీసర్, సెక్యూరిటీ అసిస్టెంట్, జూనియర్ స్టెనోగ్రాఫర్, స్టాఫ్ కార్ డ్రైవర్ తదితరాలు
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: అక్టోబర్ 20
- వెబ్‌సైట్: www.iiim.res.in

### సెంట్రల్ ట్యాక్స్‌లో...

**కొచ్చిలోని ఆఫీస్ ఆఫ్ ది ప్రిన్సిపల్ కమిషనర్ ఆఫ్ సెంట్రల్ ట్యాక్స్ అండ్ సెంట్రల్ ఎక్సైజ్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- మొత్తం ఖాళీలు: 14
- పోస్టులు: అసిస్టెంట్ హవాయి కమ్ కుక్, క్లర్క్, క్యాంటీన్ అటెండెంట్
- దరఖాస్తు: ఆఫ్‌లైన్‌లో
- చివరితేదీ: అక్టోబర్ 25
- వెబ్‌సైట్:www.cenex isekochi.gov.in

### నిట్‌లో...

**జలంధర్‌లోని డా.బీఆర్ అంబేద్కర్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)లో నాన్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- మొత్తం ఖాళీలు: 16
- పోస్టులు: రిజిస్ట్రార్, లైబ్రరీయన్, టెక్నికల్ ఆఫీసర్, ఈఈ, మెడికల్ ఆఫీసర్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: అక్టోబర్ 23
- వెబ్‌సైట్: www.nitj.ac.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

**పోటీ పరీక్షల ప్రత్యేకం**
- గ్రూప్స్-1 ప్రత్యేకం : జనరల్ ఎస్సే, సైన్స్&టెక్నాలజీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# మొదటి సాలార్ జంగ్ ప్రవేశపెట్టిన నూతన నాణేలు?

**గ్రూప్స్ ప్రత్యేకం**
**చరిత్ర బిట్స్**

**అక్టోబర్ 2 తరువాయి..**

201. **నిజాం పాలనకు సంబంధించి కింది అంశాలను సరిగా జతపరచండి.**

| | |
|---|---|
| 1. ఉచిత ప్రాథమిక విద్య ప్రారంభం | ఎ. 1919 |
| 2. మరణశిక్ష రద్దు | బి. 1927 |
| 3. హైకోర్టు భవన నిర్మాణం | సి. 1922 |
| 4. అలీసాగర్ నిర్మాణం | డి. 1931 |

1) 1-బి, 2-సి, 3-ఎ, 4-డి
2) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
4) 1-సి, 2-ఎ, 3-డి, 4-బి

202. **జతపరచండి.**

| ప్రాజెక్టు | నిర్మాణం |
|---|---|
| 1. ఉస్మాన్‌సాగర్ | ఎ. ఆలేరు ఉపనదిపై |
| 2. హిమాయత్ సాగర్ | బి. మంజీర నదిపై |
| 3. నిజాంసాగర్ | సి. మూసీ నదిపై |
| 4. పోచారం రిజర్వాయర్ | డి. మూసీ ఉపనది ఇసీపై |

1) 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
2) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
4) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి

203. **మీర్ ఉస్మాన్ అలీఖాన్ హైదరాబాద్ రాజ్యంలో విద్యాభివృద్ధికి తన మొత్తం బడ్జెట్‌లో ఎంత శాతం కేటాయించాడు?**
1) 10 2) 11 3) 12 4) 13

204. **సరైన వ్యాఖ్య/వ్యాఖ్యలను గుర్తించండి.**
ఎ. ఉస్మానియా యూనివర్సిటీ దేశంలోనే ఏడో పురాతన, దక్షిణ భారతదేశంలో మూడో పురాతన విశ్వవిద్యాలయంగా గుర్తింపు పొందింది
బి. ఉస్మానియా యూనివర్సిటీ ఆంగ్లం బోధనా భాషగా ప్రారంభమైంది
సి. ఉస్మానియా యూనివర్సిటీ మొదటి వైస్ ఛాన్సలర్ హబీబుర్ రహ్మాన్ ఖాన్
1) ఎ 2) బి 3) ఎ, సి 4) ఎ, బి

205. **దేశంలో స్థానిక భాష (ఉర్దూ)లో బోధన ప్రారంభించిన మొదటి యూనివర్సిటీ?**
1) అలీఘర్ ముస్లిం యూనివర్సిటీ
2) ఉస్మానియా యూనివర్సిటీ
3) బెనారస్ హిందూ యూనివర్సిటీ
4) ఏదీకాదు

206. **మొదటి సాలార్‌జంగ్ పేరు?**
1) మీర్ తురాబ్ అలీఖాన్
2) మీర్ లాయక్ అలీఖాన్
3) మీర్ యూసఫ్ అలీఖాన్
4) ఎవరూ కాదు

207. **సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఎప్పుడు ఏర్పడింది?**
1) 1919 2) 1920
3) 1921 4) 1922

208. **మొదటి సాలార్ జంగ్ ప్రవేశపెట్టిన నూతన నాణేలు?**
ఎ. దినార్ బి. హాలి సిక్కా
సి. రుపయ
1) బి 2) ఎ, బి
3) బి, సి 4) పైవన్నీ

209. **ప్రతిపాదన ఎ: 1887లో హైదరాబాద్ లోని జాగీర్దార్లు ఇంగ్లిష్ మీడియం బోధనతో నిజాం కాలేజీని ఏర్పాటు చేశారు**
**కారణం ఆర్:** నిజాం కాలంలో సమాజంలోని ఉన్నత వర్గాలకే ఆంగ్ల మాధ్యమంలో విద్య అందిందని చెప్పడానికి ఈ చర్యే ఒక ఉదాహరణ
1) ఎ, ఆర్ సరైనవి, ఆర్ ఎ కు సరైన వివరణ
2) ఎ, ఆర్ సరైనవే, కానీ ఆర్ ఎ కు సరైన వివరణ కాదు
3) ఎ సరైనది, ఆర్ తప్పు
4) ఎ తప్పు, ఆర్ సరైనది

210. **హైదరాబాద్‌లోని నిజాం కళాశాల 1948 వరకు ఏ యూనివర్సిటీకి అనుబంధంగా కొనసాగింది?**
1) ఉస్మానియా యూనివర్సిటీ
2) మద్రాస్ యూనివర్సిటీ
3) నాగపూర్ యూనివర్సిటీ
4) ఏదీకాదు

211. **సరైన వ్యాఖ్య/వ్యాఖ్యలను గుర్తించండి.**
ఎ. ఏడో నిజాం 1939లో వందేమాతర గీతంపై నిషేధం విధించాడు. హిందూ విద్యార్థులు ఉస్మానియా యూనివర్సిటీ హాస్టల్‌లో ఈ గీతం ఆలపించరాదు. ఇలా చేసిన విద్యార్థులను యూనివర్సిటీ నుంచి బహిష్కరించారు. బహిష్కరణకు గురైన వారు చదువుల కోసం నాగపూర్ వెళ్లాల్సి వచ్చేది. నాడు బహిష్కరణకు గురైన వారిలో పీవీ నరసింహారావు ఒకరు
బి. ఆ కాలంలో తరగతుల ప్రారంభానికి ముందు ఏడో నిజాంను స్తుతిస్తూ ఉర్దూలో ప్రార్థన చేయాలని విద్యాశాఖ ఆదేశించింది
సి. ఏడో నిజాం నిష్పక్షపాలన సమాజంలోని అన్ని వర్గాల మద్దతు లభించింది
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఎ, సి

212. **నిజాం కాలంలో ఏర్పడిన సంస్థలకు సంబంధించి అంశాలను జతపరచండి.**

| | |
|---|---|
| 1. మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ | ఎ. 1927 |
| 2. తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ | బి. 1921 |
| 3. హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ | సి. 1938 |
| 4. నైజాం ఆంధ్ర జన సంఘం | డి. 1939 |

1) 1-ఎ, 2-డి, 3-సి, 4-బి
2) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
4) 1-సి, 2-ఎ, 3-డి, 4-బి

213. **సాలార్ జంగ్ బిరుదుతో మీర్ అలీఖాన్ హైదరాబాద్ రాజ్య దివాన్‌గా ఏ సంవత్సరంలో నియమితుడయ్యాడు?**
1) 1883 2) 1884
3) 1889 4) 1890

214. **సాలార్ జంగ్ ఏర్పాటు చేసిన నాలుగు సుభాలను మీర్ ఉస్మాన్ అలీఖాన్ రద్దు చేసిన సంవత్సరం?**
1) 1925 2) 1926
3) 1924 4) 1923

215. **మీర్ లాయక్ అనేది ఎవరి అసలు పేరు?**
1) మూడో సాలార్ జంగ్
2) రెండో సాలార్ జంగ్
3) కిషన్ పెర్షాద్
4) ఎవరూ కాదు

216. **ప్రతిపాదన ఎ: అసఫ్‌జాహీల పాలనలో హైదరాబాద్ రాజ్యంలో 1885 వరకు పర్షియానే అధికార భాషగా కొనసాగింది**
**కారణం ఆర్:** 1885లో నాటి ప్రధాని (దివాన్) రెండో సాలార్ జంగ్ పర్షియా స్థానంలో ఉర్దూను అధికార భాషగా మార్చాడు
1) ఎ, ఆర్ సరైనవి, ఆర్ ఎ కు సరైన వివరణ
2) ఎ, ఆర్ సరైనవి, కానీ ఆర్ ఎ కు సరైన వివరణ కాదు
3) ఎ సరైనది, ఆర్ తప్పు
4) ఎ తప్పు, ఆర్ సరైనది

217. **హైదరాబాద్ నగర వాస్తు శిల్పి ఎవరు?**
1) మీర్ మోమిన్ అస్త్రాబాది
2) మీర్ ఖాసీం అలీ
3) మీర్ హకీం 4) ఎవరూ కాదు

218. **నిజాం కాలం నాటి రెవెన్యూ విధానం?**
1) మహాకామా 2) జిలాబందీ
3) గల్లాబక్ష్ 4) ఏదీకాదు

219. **మొదటి సాలార్ జంగ్‌కు సంబంధించి కింది వ్యాఖ్యలను పరిశీలించండి.**
ఎ. మొదటి సాలార్ జంగ్ 24 ఏళ్ల వయసులో 1853, మే 31న హైదరాబాద్ రాజ్య దివాన్‌గా నియమితుడయ్యాడు
బి. ఈయన వరుసగా ముగ్గురు నిజాంల దగ్గర 30 సంవత్సరాల పాటు పని చేశాడు
సి. దివాన్ పదవికి ముందు ఈయన రక్షణ శాఖలో ఉన్నతాధికారిగా పని చేశాడు
**సరైన వ్యాఖ్య/వ్యాఖ్యలను గుర్తించండి.**
1) ఎ 2) బి 3) ఎ, బి 4) సి

220. **మొదటి సాలార్ జంగ్ రాజకీయ గురువు ఎవరు?**
1) మునీరుల్ ముల్క్
2) సిరాజ్ ఉల్ ముల్క్
3) షేక్ ఉమర్ కర్మాన్
4) నవాబ్ సర్వర్ ఉల్‌ముల్క్

221. **సాలార్ జంగ్ ప్రఖ్యాతి చెందిన పాలరాతి శిల్పం వియల్డ్ రెబెక్కాను విదేశాల్లోని ఏ నగరం నుంచి హైదరాబాద్ తీసుకొచ్చాడు?**
1) లండన్ 2) రోమ్
3) ప్యారిస్ 4) న్యూయార్క్



222. **మొదటి సాలార్ జంగ్ పాలనలో గ్రామ పరిపాలనకు సంబంధించి జతపరచండి.**

| | |
|---|---|
| 1. తలారీ | ఎ. సాగునీటి అవసరాలు |
| 2. పట్వారీ | బి. గ్రామ కాపలా |
| 3. నీరి | సి. భూమి శిస్తు, ఆదాయ వ్యయాల |
| 4. దేడ్ | డి. గ్రామ చావిడి దగ్గర సేవలు |

1) 1-బి, 2-సి, 3-ఎ, 4-డి
2) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
4) 1-సి, 2-ఎ, 3-డి, 4-బి

223. **మొదటి సాలార్‌జంగ్ మంత్రి మండలికి సంబంధించి కింది వాటిని జతపరచండి.**

| | |
|---|---|
| 1. బషీర్ ఉద్దౌలా బహదూర్ | ఎ. న్యాయమంత్రి |
| 2. ముఖరం ఉద్దౌలా బహదూర్ | బి. రెవెన్యూ మంత్రి |
| 3. పోలీస్ మంత్రి | సి. షంషీర్ జంగ్ బహదూర్ |
| 4. సాహెబ్ జంగ్ | డి. ప్రజా పనులు |

1) 1-బి, 2-సి, 3-ఎ, 4-డి 2) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ 4) 1-సి, 2-ఎ, 3-డి, 4-బి

224. **భూమిశిస్తు వసూలు చేసే అధికారులను ఏమనేవారు?**
1) బిల్ మక్తేదారులు 2) రిజెంట్
3) జుమేదార్ 4) ఏదీకాదు

225. **మొదటి సాలార్ జంగ్ హైదరాబాద్ రాజ్యాన్ని ఏ విధంగా విభజించాడు?**
1) 6 సుభాలు, 20 జిల్లాలు
2) 5 సుభాలు, 17 జిల్లాలు
3) 4 సుభాలు, 16 జిల్లాలు
4) 7 సుభాలు, 10 జిల్లాలు

226. **కింది వ్యాఖ్యలను పరిశీలించండి.**
ఎ. మొదటి సాలార్ జంగ్ 1868లో సదర్ ఉల్ మిహమ్ అనే పేరుతో తన మంత్రిమండలిని ఏర్పాటు చేశాడు
బి. ముఖ్యమైన ఆర్థిక, సైనిక, తపాలా శాఖలు దివాన్ ఆధీనంలోనే ఉండేవి
సి. పాలనా సౌలభ్యం కోసం వ్యవస్థను 10 శాఖలుగా విభజించాడు
**సరైన వ్యాఖ్య/వ్యాఖ్యలను గుర్తించండి.**
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఎ, సి

227. **నిజాం సంస్థానంలో 'బలుతాదార్' అంటే ఎవరు?**
1) ప్రభుత్వ అధికారులు
2) వెట్టి చాకిరీ వర్గం
3) జమీందారీ వర్గం
4) వర్తకులు

228. **భూమి శిస్తును ధాన్య రూపంలో వసూలు చేయడాన్ని ఏమనేవారు?**
1) బటాయి విధానం
2) రైత్వారీ విధానం
3) మహల్వారీ విధానం
4) మున్సబ్‌దారీ విధానం

229. **సరికాని వ్యాఖ్య/వ్యాఖ్యలను గుర్తించండి.**
ఎ. ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి మొదటి సాలార్ జంగ్ స్వయంగా తన జీతం తగ్గించుకుని, ఉన్నతోద్యోగుల జీతాలను, అదనంగా ఉన్న సైనిక బలగాలను తగ్గించాడు
బి. భూమి శిస్తును, ఆస్తి పన్నును పెంచాడు
సి. భూమి శిస్తును ధాన్య రూపంలో కాకుండా ధన రూపంలో చెల్లించాలని ఆదేశించాడు
1) ఎ 2) సి
3) బి 4) ఎ, సి

230. **మొదటి సాలార్ జంగ్ కాలానికి సంబంధించి కింది వాటిని జతపరచండి.**

| | |
|---|---|
| 1. కేంద్ర ఇనాం కార్యాలయం | ఎ. 1875 |
| 2. హాలిసిక్కా కరెన్సీ (నాణెం) ప్రారంభం | బి. 1858 |
| 3. నిజాం స్టేట్ రైల్వే శాఖ ఏర్పాటు | సి. 1869 |
| 4. స్టాంప్ పేపర్ కార్యాలయం ఏర్పాటు | డి. 1861 |

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3) 1-సి, 2-ఎ, 3-డి, 4-బి
4) 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 201. 1 | 202. 1 | 203. 2 | 204. 3 |
| 205. 2 | 206. 1 | 207. 2 | 208. 1 |
| 209. 1 | 210. 2 | 211. 2 | 212. 1 |
| 213. 2 | 214. 4 | 215. 2 | 216. 1 |
| 217. 1 | 218. 2 | 219. 3 | 220. 4 |
| 221. 2 | 222. 1 | 223. 2 | 224. 1 |
| 225. 2 | 226. 2 | 227. 2 | 228. 1 |
| 229. 3 | 230. 1 | | |

సత్యప్రకాశ్
ఏకేఆర్ స్టడీసర్కిల్
వికారాబాద్